TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :19 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.13.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## జల రాజకీయం..... అధికార, ప్రతిపక్షం ఢీ అంటే ఢీ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. రోజురోజుకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అగ్గి రాజేస్తున్నది. అధికార, ప్రతిపక్షం మధ్య ఢీ అంటే ఢీ అనే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. పోటా పోటీగా స్పందిస్తున్నాయి. కాళేశ్వరం బ్యారేజీలపై దాదాపు ఏడాదిన్నరపాటు విచారించిన పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల సర్కారుకు నివేదికను అందజేసిన సంగతి తెలిసిందే. అన్నీ తానై వ్యవహరించి నిర్ణయాలు తీసుకున్న మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులూ బాధ్యులని నివేదిక తేల్చింది. ఈనేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్, ఇతరులు మీడియాతో మాట్లాడుతూ పాత బీఆర్‌ఎస్ సర్కారుతోపాటు అప్పటి పాలకవర్గానిదే బాధ్యత అంటూ విమర్శలకు దిగారు. నివేదిక సర్కారుకు అందిన వెంటనే అది తప్పులతడక, అబద్ధాల పుట్ట అంటూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన హరీశ్‌రావు, తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావును కలిశారు. పూర్తిస్థాయి కమిషన్ నివేదిక కాపీ ఇవ్వాలంటూ తన తరపున, కేసీఆర్ తరపున వినతిపత్రాలు సమర్పించారు. దీనిపై అసెంబ్లీలో మాటల యుద్ధం జరిగే అవకాశం లేకపోలేదు. ఇందుకోసం పంద్రాగస్టు తర్వాత వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం ద్వారా బీఆర్‌ఎస్‌ను ప్రజల్లో దోషిగా నిలపాలనే వ్యూహంతో సర్కారు కదలికలు ఉన్నాయి. వాటిని అడ్డుకునేందుకు కేసీఆర్ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. ఆ పార్టీ నేతలతో సమాలోచనలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో జలరాజకీయం మరింత వేడెక్కనుంది. ఇందుకు అసెంబ్లీ వేదిక కానుంది. అయితే ఈ నివేదికపై పోలీసు 'సిట్' ఏర్పాటు చేయాలా ? పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగానే బాధ్యులపై కేసులు పెట్టి చర్యలకు దిగాలా ?



అనే మీమాంసలో ప్రస్తుతం సర్కారు ఉంది. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లోగా తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతు భరోసా, ఇతర పథకాల అమలుతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత కొంత తగ్గిందనే భావన సర్కారులో నెలకొంది. బీసీ రిజర్వేషన్లను కేంద్రం అనుమతించకపోతే, పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలుచేయడం ద్వారా పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని రేవంత్ సర్కారు భావిస్తున్నది. ఈ ఎన్నికలకు ముందే కాళేశ్వరం నివేదిక ఆధారంగా అరెస్ట్‌లు ప్రారంభిస్తే నష్టపోయే ప్రమాదముందనే అభిప్రాయాలు వస్తున్నాయి. అసలు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ముట్టుకునే దమ్ముందా అనే రాజకీయ సవాళు సైతం వినిపిస్తున్నాయి. కాళేశ్వరంతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన తెలంగాణ, అదే ప్రాజెక్టుతో మళ్లీ వార్తల్లో నిలిచే పరిస్థితులు ఏర్పడవచ్చని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## అనిశెట్టి రజిత మరణం పట్ల కవిత దిగ్భ్రాంతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. టి రజిత తెలంగాణ మలి దశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రోత్సాహంతో అనేక బహిరంగ సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షితులయ్యేలా చేశారని కవిత గుర్తుచేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నేడు, రేపు హాఫ్ డే స్కూల్స్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు బుధ, గురువారాల్లో ఒంటిపూట మాత్రమే పనిచేస్తాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం పూట హాఫ్ డే మాత్రమే స్కూళ్లు ఉంటాయనీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## రాష్ట్రంలో భారీగా రహదారుల నిర్మాణం

. హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో హ్యామ్ ప్రాజెక్టు కింద భారీగా రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. గత ప్రభుత్వం అభివద్ధి పనుల బకాయిల పేర రూ.45,000 కోట్లను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని విమర్శించారు. తెలంగాణ రైజింగ్‌లో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలనీ, హ్యామ్ రోడ్డు పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్ షోకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు నాగరికతకు చిహ్నాలు, రహదారులు అభివద్ధి జరిగితే మారుమూల ప్రాంతాల నుంచి ఎక్కడికైనా ఉత్పత్తైన వస్తువులను సులువుగా తరలించవచ్చని అన్నారు. రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు పెరిగి తద్వారా మన రాష్ట్ర యువతకు ఉపాధి, ఆదాయం సమకూరుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు తెలంగాణ రైజింగ్‌లో భాగంగా మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలను ముందుకు తీసుకు వెళుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 17 ప్యాకేజీల ద్వారా 7,947 కిలోమీటర్లు, రోడ్లు భవనాల శాఖ పరిధిలో 17 ప్యాకేజీల ద్వారా 5,190 మేరకు రోడ్లు అభివద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. క్యాబినెట్ ఆమోదించిన రోడ్డు పనులకు త్వరితగతిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభిం




చాలనీ, కాంట్రాక్టర్లకు ఆర్థికంగా ప్రోత్సాహం కల్పించేందుకు బ్యాంకర్లతోనూ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు దష్టి పెట్టి పని చేయడంతో క్రమంగా ఆర్థిక పరిస్థితులు చక్కబడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల ఇబ్బందులను అధిగమించే ప్రయత్నం చేస్తుందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

అద్దంలాంటి రోడ్లు:కోమటిరెడ్డి

ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించనున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ రోడ్ షోకు వచ్చిన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్క, సహచర మంత్రివర్యులు సీతక్కకు ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే, హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో రహదారుల నిర్మాణానికి పూనుకున్నామన్నారు. ప్రజలను రహదారులతో అనుసంధానించడం, రాష్ట్ర అభివద్ధిని ప్రోత్సహించడం, తెలంగాణ భవిష్యత్తుకు రూపకల్పన చేయడం అనే ఆశయంతో అవిశ్రాంతంగా కషి చేస్తున్నామన్నారు. తెలంగాణ, దేశంలోనే అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటనీ, గత పదేండ్లలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మాత్రం ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు.

రాష్ట్ర ఆర్థిక పురోగతి ఎంత ముఖ్యమో, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. హ్యామ్ మొదటి దశలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం 17 ప్యాకేజీలలో 7,947 కిలోమీటర్ల రోడ్డు పనులను చేపడుతుందన్నారు. రోడ్లు, భవనాల శాఖ అభివద్ధి చేయాలని తలపెట్టిన 12 వేల కిలోమీటర్ల రహదారుల్లో మొదటి దశలో 6478.33 కోట్ల రూపాయలతో 17 ప్యాకేజీలలో 5,190 కిలోమీటర్ల రోడ్లను అభివద్ధి చేస్తుందన్నారు. మిగిలిన 6810 కిలోమీటర్ల రహదారులను వచ్చే డిసెంబర్ నాటికి టెండర్లు పిలిచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## ఓట్ల చోరీపై వినూత్న నిరసన

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ:ఓట్ల చోరీ (ఓట్ల దొంగతనం)కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వినూత్న నిరసన చేపట్టాయి. పార్లమెంట్ ఆవరణలోని మకర్ ద్వార్ వద్ద మంగళవారం ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం డిమాండ్ చేశారు. బీజేపీ పిరికిచర్య.. నియంతృత్వం.. మా గళాన్ని ఆపలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రజల ఓటు హక్కు కోసం తాము పోరాడుతామని నినదించారు. ఇటీవల బీహార్‌లో విడుదలైన ఓటరు ముసాయిదా జాబితాలో మింతా దేవి(124) మహిళను గుర్తించడంపై టి షర్టులు ధరించి ఎంపీలు ఆందోళన చేపట్టారు. మింతా దేవి ఫొటో ఉన్న టీ షర్టులు, వాటిపై 124 నాటౌట్ అని రాసి ఉన్న వాటిని ధరించి నిరసనలో పాల్గొన్నారు.నినాదాలహౌరె త్తించారు.అంతేకాక ఈ అంశాన్ని సీరియస్‌గా ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈ టీ–షర్టులు కేవలం నిరసన సాధనాలు మాత్రమే కావని, ఈ సమస్య తీవ్రత గురించి చెప్పడమే తమ ఉద్దేశమని అన్నారు. పార్లమెంటు ఆవరణలోజరిగినఈ ఆందోళనలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున




ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీవాద్రా, టీఎంసీ ఎంపీ డెరెక్ ఓ బ్రెయిన్,డీఎంకే ఎంపీలు టిఆర్ బాలు,తిరుచ్చి శివ, కనిమొళి, ఎన్సీపీ నేత సుప్రియాసులే, సీపీఐ(ఎం)ఎంపీలు జాన్ బ్రిట్టాస్, అమ్రారామ్,రాధాకృష్ణన్, శివదాసన్, ఎస్.వెంకటేషన్, ఎఎ రహీమ్,సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్, ఎస్పీ ఎంపీ రాంగోపాల్ యాదవ్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ,శివసేనఎంపీఅరవింద్ సావంత్ పాల్గొన్నారు.

## వర్షాలతో జాగ్రత్త



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: "లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెళ్లేదు. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి. గతంలో ఊహించని విధంగా ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది. అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తితే, ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి" అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి, 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్‌లో నీరు ప్రమాద స్థాయికి చేరిన చోట్లకు ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని చెప్పారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్‌ఎం రేడియోల్లో పబ్లిక్ అలర్ట్ ప్రసారం చేయాలని చెప్పారు. "24 గంటల్లో 2 సెంటిమీటర్ల వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి. క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి.

సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయకుండా సమాచార శాఖ ఎప్పటికప్పుడు వారికి సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.

అధికారుల మధ్య నిరవధికంగా కమ్యూనికేషన్ ఉండేలా అత్యవసర గ్రూప్‌లను ఏర్పాటు చేసి జట్టుగా పరిస్థితులను ఎదుర్కోవాలని చెప్పారు. ఏదైనా జిల్లాలో అధిక వర్షపాత సూచనలు ఉంటే ఆయా ప్రాంతాలపై అవగాహన ఉన్న సీనియర్ అధికారులను అక్కడి పర్యవేక్షణకు ఉపయోగించాలని కోరారు. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలకు హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేందుకు వీలుగా వైద్యులు, ఔషధాలు ఇతర ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పిడుగుపాట్లతో పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయినప్పుడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించి బాధితులకు పరిహారం అందేలా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

హైదరాబాద్ నగరంలో

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్‌లు సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, పురపాలకశాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. హైడ్రా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలనీ, ప్రజల నుంచి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల పండుగ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో ఈ నెల 23 న "పొలాల పండుగ" సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబధిత అధికారులు, గ్రామస్తులతో కలసి మంగళవారం పరిశీలించారు. జిల్లా యంత్రాంగం టూరిజం శాఖ, డిఆర్డిఓ డిపిఓ డిస్టిక్ అగ్రికల్చర్ , డిస్టిక్ హార్టికల్చర్ శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు స్టేట్ టీమ్ NGO Aadhyakala (ఆద్యకళా)అధ్యక్షులు జయదీర్ తిరుమలరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వీరి సలహాలు ఇవ్వడం జరిగింది. పండుగకు సంబంధించి ఏర్పాటు చేసిన డేమో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రొఫెసర్ తిరుమల రావు తో కలసి తిలకించారు. స్థానిక అధికారులు, గ్రామస్తులతో ఏర్పాట్ల ప్రగతి పై సమీక్షించారు. పండుగ సందర్భంగా పర్యాటకులకు అందించబోయే సాంస్కృతిక కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య పరిస్థితులు మొదలైన అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పొలాల పండుగ సంస్కృతి సంప్రదాయాలతో ఈ పండుగ ను ఘనంగా నిర్వహించుకుంటారని, "పొలాల పండుగ మన సంస్కృతిని, వ్యవసాయాన్నీ ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమం. ఈ వేడుక రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా అన్ని ఏర్పాట్లూ సమర్థవంతంగా ఉండాలి" అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, హస్తకళల ప్రదర్శనలు, తినుబండారాల స్టాళ్లు, జానపద నృత్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవలే మత్తడివాగులో పూడిక తీసిన తరువాత నీరు పుష్కలంగా వస్తున్నాయని, ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ ప్రొఫెసర్ తిరుమల రావు, సంబధిత జిల్లా అధికారులు, టూరిజం అధికారి రవి ఆర్డీవో డిపిఓ సి పి ఓ ప్రత్యేక అధికారి , ఎంఆర్ ఓ లక్ష్మీ, ఎంపిడిఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి

# ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, గృహ జ్యోతి / మహాలక్ష్మి, సౌర విద్యుత్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘాలకు చెల్లింపులు, గృహ జ్యోతి – మహాలక్ష్మి, భూ భారతి, ఇసుక, గ్రావెల్ సమస్యలు, సౌర విద్యుత్ వ్యవస్థలు వంటి ముఖ్య అంశాలపై సమీక్ష జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. సంబంధిత శాఖలైన ZP CEO, DRDO, మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ, గ్యాస్ ఏజెన్సీలు, RDO లు, తహసీల్దార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరందరితో కలెక్టర్ సమస్యల పరిష్కార మార్గాలను చర్చించారు. సౌర విద్యుత్ – ప్రభుత్వ భవనాలపై ఏర్పాట్ల పై కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ భవనాలు, అలాగే ప్రభుత్వ విభాగాలకు చెందిన బహిరంగ స్థలాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని,

ఒక 1 కిలోవాట్ (kW) సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నియంత్రిత నీడ లేకుండా 100 చ.అ. పైకప్పు (roof area) అవసరం, ఇది సగటున రోజుకు 4 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ఒక్క kW వ్యవస్థ ఏర్పాటుకు ఖర్చు సుమారు రూ.50,000 నుండి రూ.60,000 వరకు ఉంటుంది.

ఈ విధంగా ఏర్పాటు చేస్తే విద్యుత్ ఆదా తో పాటు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని అన్నారు.

భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై అన్ని మండలాల వారీగా రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీసి ఇందిరమ్మ కమిటి సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డిఓ స్రవంతి, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం తాంసి మండలం పొన్నారి లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు .ఈ సందర్భంగా లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయి, ఇప్పటి వరకు ఎంతఖర్చు చేశారు ? ఇసుక ఎక్కడి నుండి తెచ్చుకుంటున్నారు ? ఇటుకలకు ఒక ట్రిప్ కు ఎంతఖర్చు అవుతుంది, తదితర అంశాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎంపీడీవో, పంచాయితి సెక్రటరి లు ఇసుక ఎక్కడెక్కడ అవసరం ఉందో తెలుసుకొని, ఇసుక అందుబాటులో ఉన్న చోట వారికి కూపన్ ఇచ్చి పంపించాలని, ఇసుక ఉచితంగానే ఇస్తారని ట్రాన్స్పోర్ట్ చార్జీ లు మాత్రమే పెట్టుకోవాలని అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తెలియజేయాలని అన్నారు. ఆన్ లైన్ నమోదును పరిశీలించి నెట్ వర్క్ ప్రాబ్లం సరిచేసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో, ఎంపీ ఓ లబ్దిదారులు, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

24 / 7 సర్వీస్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పశువులకు ప్రత్యేక దృష్టి సారించి, తగు ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ: రానున్న నాలుగు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న సందర్భంగా భారీ వర్షాల పరిస్థితి పై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , సంబధిత మంత్రులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, SP లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతేనే తప్పా సెలవులు ఇవ్వాలని, 24 / 7 సిబ్బంది అత్యవసర సేవలకు అందుబాటులో ఉండాలన్నారు. మనుషులు, పశువులను కాపాడుకోవాలని, టాప్ నుండి బాటమ్ వరకు పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు అత్యవసరం అయితే హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవాలని నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపు గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఓవర్ ఫ్లో బ్రిడ్జీ ల పై ప్రత్యేక దృష్టి సారించాలి, పోలీస్ సిబ్బందిని నియమించాలని, భారికెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి మొబైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ 18004251939 కు కాల్ చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిర ప్రియదర్శిని మైదానంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



బైక్ నడుపుతున్న జిల్లా పాలన అధికారి పక్కన డి వై ఎస్ ఓ శ్రీనివాస్ దృశ్యం



పోస్టర్లు విడుదల చేస్తున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిర ప్రియదర్శిని మైదానంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యువతకు hiv, ఎయిడ్స్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో అక్టోబర్ 31 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగానే ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకుని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల పట్ల విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మెడికల్ సిబ్బంది సైతం పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హాట్ స్పాట్స్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, లో లెవెల్ వంతెనల వద్ద నీటి ప్రవాహం ఉన్న సమయంలో అటుగా వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ.... జిల్లాలో ప్రస్తుతం 0.3 శాతం ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఉన్నాయని, గతంతో పోలిస్తే కేసుల సంఖ్య తగ్గిందన్నారు. వ్యాధి నివారణ చర్యలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. వ్యాధి సంక్రమించినవారు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా క్రమం తప్పకుండా మాత్రలు తీసుకుంటూ వ్యాయామం చేయాలని సూచించారు. అనైతిక లైంగిక చర్యల వల్ల వ్యాధి సోకుతుందని, రక్తం ట్రాన్స్ఫర్ చేసే సమయంలోనూ పూర్తి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎయిడ్స్ పరిక్షలతో పాటు.... ఉచితంగా వైద్య చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివైఎస్ఓ అధికారి శ్రీనివాస్ సంబధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 3రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావు, పలువురు మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక వర్షాల వల్ల హఠాత్తుగా వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున పశుకాపరులకు జాగ్రత్తలు తెలియజేయాలని, ప్రమాదకర వంతెనల వద్ద వరదల సమయంలో ప్రజలు దాటకుండా పోలీసులు కాపలా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తాల్సిన పరిస్థితి వస్తే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో నిరంతరం అందుబాటులో ఉండి, సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తప్పక పాటించాలని, కాజ్‌వేలపై ప్రయాణం నిషేధించాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోతే వెంటనే స్పందించాలని, శిథిల భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. నదులు, వాగుల వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలని, నీటి కలుషితం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ప్రజలకు టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో 24/7 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో 91005 77132 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# రైతు బీమా కోసం దరఖాస్తులు ఇవ్వండి

రామగిరి:అమృత్ తెలంగాణ: రామగిరి మండలంలోని కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొంది భూభారతి పోర్టర్ లో డిజిటల్ సైన్ చేసుకొని పట్టాలు పొందిన 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి (ఏఓ) చిందం శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీకాంత్ మాట్లాడుతూ,రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా దరఖాస్తు ఫారం దరఖాస్తులను రైతు స్వయంగా వచ్చి 12, 08, 2025 తేదీలోగా మండలంలోని అందుబాటులో ఉన్న రైతు వేదికల్లో అందజేయాలని సూచించారు. ఇంతక ముందు నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణ ఉంటే సరిచేసుకోవాలని ప్రమాదవశాత్తు నామిని చనిపోయిన కొత్త నామినేని మార్పు కోసం వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.



# రాబోయే 72 గంటల్లో అతి భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్ల కూడదు, ముఖ్యంగా వ్యవసాయ రైతులు విద్యుత్ తీగలతో, స్తంభాలతో అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లాలో ఎక్కడ ఏ విపత్తు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలి**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాబోయే 72 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఇది వరకే ఎస్పీ గారు కడెం ప్రాజెక్ట్ లోతట్టు ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా అనుసందానిత ఇరిగేషన్ అధికారులతోమాట్లాడి ఆపత్కాల పరిస్థితులకు ముందుగానే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ తగు సూచనలు చేశారు.

చెరువులు, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, కాలువలు దాటేందుకు ప్రయత్నించ వద్దు.

వ్యవసాయ రైతులు పొలాల్లో పని చేసే సమయంలో విద్యుత్ తీగలు, స్తంభాల సమీపంలో జాగ్రత్తగా ఉండాలి.

వరద ప్రభావిత ప్రాంతాలైన కడెం, స్వర్ణ ప్రాజెక్టు చుట్టూ పక్కన ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి.

పిల్లలు, వృద్ధులు, వర్షం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలి.

వర్షాల సమయంలో రోడ్లు, వంతెనలు, జలప్రవాహ ప్రాంతాలు దాటేందుకు ప్రయత్నించరాదు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు చెరువులు, కుంటలు సందర్శనకు వెళ్ళకూడదు.

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 లేదా స్థానిక పోలీసు హెల్ప్‌లైన్‌కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అంతేకాకుండా పోలీసు అధికారులకు, సిబ్బందికి ముందస్తు చర్యల్లో భాగంగా కీలక ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఎలాంటి విపత్తులు జరగకుండా ప్రజల రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలి.

బ్లూ కోల్ట్ టీమ్‌లు, పెట్రో కార్ వాహనాలు 24/7 అలర్ట్ మోడ్‌లో ఉండాలి.

రహదారుల పై ట్రాఫిక్ స్తంభించకుండా తగు చర్యలు చేపట్టాలి

ఏదైనా విపత్తు సంభవించినప్పుడు సిబ్బంది,రెస్క్యూ టీమ్ తో కలిసి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రేపు(బుధవారం) జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా ఇప్పటివరకు నమోదైన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలన్నారు. అన్ని శాఖల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (PIO) తప్పనిసరిగా ఉండాలని, 4(1) బి రిజిస్టర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రేపు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై కమిషన్ బృందం విచారణ చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకట రాయుళ్ల అరెస్ట్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. 7 మొబైల్ ఫోన్లు, రూ 8610/- నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం. పక్కా సమాచారంతో సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని బృందం పేకాట స్థావరం పై దాడి. ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్

నిందితుల వివరాలు. బొంపల్లి నరేష్, సురుకుంటి హరీష్ రెడ్డి, మద్దికుంట్ల పురుషోత్తం, అడ్డి నరేందర్ రెడ్డి, మద్దికుంట వెంకన్న, లోక కిష్టారెడ్డి, సోమ గణేష్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని దిమ్మ గ్రామ శివారులో విశ్వసనీయ సమాచార మేరకు దాడి ఏడుగురిపై కేసు నమోదు.

# బాధిత కుటుంబానికి 10 లక్షల ప్రమాదభీమా..... అందజేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్,.....



ప్రమాద బీమా 10 లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా కుభీర్ ఆగస్టు 12 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు యశోద పాము కాటు తో మృతి చెందడం తో మృతి రాలి భర్త బొడ్డు పోతన్న కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ 10 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో ఇస్తున్న ఇందిర మహిళ శక్తి ప్రమాద భీమా కష్ట కాలం లో అండగా ఉంటుందన్నారు.. కార్యక్రమం లో ఐకేపీ ఏపీఎం రాథోడ్ ఉత్తమ్, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ స్వాతి, ఐకేపీ సి. సి. సరస్వతి, బిజెపి కుభీర్ మండల, నిర్మల్ నాయకులు సత్యనారాయణ్ గౌడ్ అధ్యక్షులు యేశాల దత్తాత్రి, నాయకులు సంప్లీ రమేష్ గులాబ్, నాగేందర్,తదితరులు ఉన్నారు.

# అమ్మక్కపేట్ సబ్స్టేషన్ కు అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్

## పనుల పురోగతిని పరిశీలించిన ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం





ఇబ్రహీంపట్నంఅమృత్ తెలంగాణఆగస్ట 12 మండలంలోని అమ్మక్కపేట్ కు 33/11కేవీ సబ్స్టేషన్ లో సామర్థ్యానికి మించి లోడు నమోదు అవుతున్న దృష్ట్యా రూ. 85 లక్షలతో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి కావడం, మూడు రోజుల క్రితం సబ్స్టేషన్ కు రవాణా కావడం జరిగింది. దీని స్థాపనకు అవసరమయ్యే బే- విస్తరణ పనుల పురోగతిని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, 18 వ తేదీ లోగా అందుబాటులోకి తేవాలని గుత్తేదారు ను మందలించారు. ఖరీఫ్ పంటల కొరకు లోడు రోజురోజుకూ అనూహ్యంగాపెరుగుతుందని, వాటిని తట్టుకోవాలంటే రెండవ5ఎంవిఏ పవర్‌ట్రాన్స్ఫార్మర్ వినియోగం లోకి తేవడంఅత్యావశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, మల్లాపూర్ ఏడీఈ మనోహర్, కన్స్ట్రక్షన్ ఏడీఈ రాజబ్రహ్మాచారి, ఏఈ రవి, సబ్ ఇంజినీర్ చవాన్ ఇందాల్, లైన్మన్ రాము,గుత్తేదారు లింగం పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ ను సన్మానించిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఇన్చార్జ్ ఎమ్ఏ లతీఫ్



సబ్ కలెక్టర్ ను శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్ఏ లతీఫ్,



సబ్ కలెక్టర్ తో ఎమ్ఏ లతీఫ్,

నిర్మల్ జిల్లా భైంసా ఆగస్టు12 అమృత్ తెలంగాణ భైంసాలో మంగళవారం రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మైనారిటీ ఇంచార్జ్ ఎమ్ఏ లతీఫ్, ఆధ్వర్యంలో నూతన సబకలెక్టర్ గా బధ్యతలు స్వీకరించిన అజమేరా సాంకేతకుమార్, ఐఏఎస్ ను శాలువా మరియు పూలమాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కదం ఆత్మరాం, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షులు, రాజేశ్వర్, ఎలాగాం, షైక్ హిమద్, శైకమౌలానా, భైంసా టౌన్ సెక్రటరీ సేవదల్, అధ్యక్షులు అనిల్, పారిడి రమేష్, విజయ్, కుబీర్ మండలం సేవాదళ్ అధ్యక్షులు కార్యక్రమం లో పాల్గొన్నారు

# ఝురి బి తండాలో పలు భాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి,



తనూర్ మండలం జెవుల కే గ్రామంలో బాధిత కుటుంబానికి పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే



తనూర్ మండలంలోని అంగీర్గా గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా తానూర్ ఆగస్టు12 తానూర్ మండలంలోని ఝురి బి తాండ గ్రామంలో ఇటీవల ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్గం సింగ్, తల్లి అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని మంగళవారం రోజు పరిమర్శించారు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అదే గ్రామనికి చెందిన జాదవ్ దనసింగ్ మాజీ సర్పంచ్, యొక్క తమ్ముడు ఆరోగ్యం బాగాలేని విషయం తెలుసుకొని వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన రాథోడ్ గోవర్ధన్, కు కొద్దీ రోజుల నుండి ఆరోగ్యం బాగాలేదు వారిని కూడా వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, మాజీ సర్పంచ్ జాదవ్ ధన్సింగ్, మాజీ సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నందగావ్ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఘనీ, మాజీ సర్పంచ్ దాగవ్ మాజీ సర్పంచ్ సాయినాథ్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మౌలా ఖాన్,ఝురి బి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ఒక ఉద్యమ, ప్రజల పార్టీ



కరీంనగర్ :అమృత్ తెలంగాణ: ఈనెల 14వ తేదీన కరీంనగర్ లో నిర్వహించే బీసీ కధనబేరి సభ విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునించారు. మంగళవారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తలకు, నాయకులకు గంగుల కమలాకర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందన్నారు. సమృద్ధి సాగునీరు, త్రాగునీరు అందించామన్నారు. పాడిపంటలు పండాయన్నారు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజాపక్షంలో ఉంటూ ప్రజలకు అండా నిలువాల్సిన అవసరముందన్నారు.

ఈ నెల 14న తలపెట్టిన బీఆర్ఎస్ బీసీ కధనబేరి సభ ను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ, ప్రజల పార్టీ అన్నారు. బీసీలను 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామా ఆడుతుందన్నారు. కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని ప్రజల్లో నిగ్గు చేర్చాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాదికారం రావాలని అన్నారు. అందుకే బీసీ కథనబేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో ఈ నెల 14న నిర్వహించనున్న బీఆర్ఎస్ బీసీ గర్జన సభ లో సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుతాన్ని నిలదీస్తామన్నారు. కేసిఆర్ పాలనలో బీసీలకు అన్ని విధాలుగా ప్రాధాన్యతనిచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. అభివృద్ధి కోసం ఎక్కడా తట్టెడు మట్టి పోసింది లేదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కాళేశ్వరం తెలంగాణ వరప్రధాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు రాక మిడ్ మానేరు, ఎల్ఎండి ఎండిపోయిందన్నారు.

సాగునీరు, త్రాగునీరు లేక తల్లడిల్లి పోతున్నారన్నారు. అందుకే ప్రజావ్యతిరేక రేవంత్ ప్రభుత్వాన్ని కడిగిపారేయాలన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ రానున్నారన్నారు. నియోజకవర్గంనుండి సుమారు పదివేల మందికి తగ్గకుండా సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ లు పిల్లి శ్రీలత-మహేష్, తిప్పర్తి లక్ష్మయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు , పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు.. తదితరులు పాల్గొన్నారు.

# వడగాం, యువకుడు రాహుల్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్... ప్రధానం చేసిన ఉస్మానియా ప్రొఫెసర్లు...

నిర్మల్ జిల్లా తనూర్ ఆగస్టు 12 తనూర్ మండలం వడగాం, గ్రామానికి చెందిన మద్నూరే రాహుల్,కు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా లభించింది. హిందీ విభాగాధిపతి ప్రొఫెసర్ వాగ్మారే మాయాదేవి పర్యవేక్షణలో "హిందీ దళిత నవలలలో మానవ హక్కులు" అనే అంశంపై విశ్లేషణాత్మక పరిశోధనచేసి,గ్రంథాన్ని సమర్పించగా, యూనివర్సిటీ అధికారులు పరిశీలించి డాక్టరేట్ పట్టా ప్రకటించారు.ఈ సందర్భంగా రాహుల్‌నుఉస్మానియా యూనివర్సిటీఅధికారులు, అధ్యాపకులు,పరిశోధన సహచరులు, బంధుమిత్రులు, గ్రామస్థులు అభినందించారు. ఆయన సాధించిన ఘనత గ్రామీణ యువతకు ఆదర్శమని, ప్రేరణగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ మద్నూరే రాహుల్, మాట్లాడుతూ "భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన ప్రజల ఆశాజ్యోతి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, పోరాటాలు నాకు ఉన్నత విద్య సాధనకు ప్రేరణగానిలిచాయి.తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, మార్గదర్శకురాలు ప్రొఫెసర్ వాగ్మారే మాయాదేవి, అధ్యాపకులు సంగీత వ్యాస్, మిత్రుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించాను. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం నాకు గర్వంగా ఉంది. భవిష్యత్తులో విద్యకు దూరంగా ఉన్న వర్గాల యువత కోసం పనిచేస్తాను" అన్నారు.



రాహుల్ కు డాక్టర్ ప్రధానం చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు

## మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయం మరియు అధిక సాంద్రత గల కూరగాయల సాగమహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని వడగాం, రాజ్ ఘుడ్, డబ్బకుచ్చి, బీంపూర్, గుంజాల, బెల్సరి రాంపూర్ అందర్ బంద్ గ్రామాలకు చెందిన కూరగాయలు సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయం మరియు అధిక సాంద్రత గల కూరగాయల సాగమహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని వడగాం, రాజ్ ఘుడ్, డబ్బకుచ్చి, బీంపూర్, గుంజాల, బెల్సరి రాంపూర్ అందర్ బంద్ గ్రామాలకు చెందిన కూరగాయలు సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మహిత స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రావు మాట్లాడుతూ మహిళా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయం మరియు జీవనోపాదుల కల్పన ద్వారా గిరిజన మహిళలు మరియు వారి కుటుంబాల జీవన ప్రమాణాలు పెంపొందించడం ముఖ్య ఉద్దేశంగా 100 మంది రైతులకు 100 ఎకరాలకు కూరగాయల సాగు కొరకు మహిత స్వచ్ఛంద సంస్థ ద్వారా కూరగాయల నారు, విత్తనాలు, ఎరువులు అందిస్తూ కూరగాయల సాగు గురించి వారికి శిక్షణ కల్పిస్తున్నామని అన్నారు, అలాగే 50 మంది మహిళా రైతులకు 50 కాడ గేదెలను అందించి పాడి పసుపు పోషణ గురించి అవగాహన కల్పిసస్తూ వారికి జీవనోపాదులు పెంపొందిస్తున్నామని అన్నారు, స్వయం సహాయక బృందాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యత గురించి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులకు అదనపు ఆదాయం మరియు నిరంతర ఆదాయ వనరును సృష్టించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని గిరిజన రైతులకు కూరగాయల సాగు కోసం సహకారం అందించడం మరియు వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వారి జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం కృషి చేయడం అభినందనీయమైన విషయమని అన్నారు, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రైతులకు శిక్షణను అందించే విషయంలో కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది ఎల్లప్పుడు ముందుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కూరగాయల సాగు చేస్తున్న క్రమంలో చీడపీడల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, అధునాతన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అత్యధిక దిగుబడి పొందే మార్గాలను గురించి వివరించారు.

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ మాట్లాడుతూ అత్యాధునిక వ్యవసాయ పద్ధతులైనటువంటి ఎత్తు కట్టలు మరియు మల్చింగ్ విధానం ద్వారా కలుపుని నివారించడం సులభతరం అవుతుందని అలాగే అధిక దిగుబడి కూడా పొందవచ్చని తెలిపారు, పొలాన్ని దున్నినప్పుడు ఎత్తుకట్టల పద్ధతి ద్వారా వ్యవసాయం చేస్తే అధిక వర్షపాతం సమయంలో పంట నీట మునిగిపోకుండా ఉండడంతో పాటు రైతులకు పంట దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు.కాలానికి అనుగుణంగా కూర ఎలా సాగు చేయడం ద్వారా పంటకు సోకే వ్యాధులను నివారించడమే కాకుండా డిమాండ్ ని బట్టి కూరగాయల సాగు చేయడం ద్వారా అత్యధిక లాభాలను రైతులు అర్జించగలరని అన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తవ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రైతులు పంట వేసే కంటే ముందు భూసార పరీక్ష చేసుకోవడం ద్వారా భూమిలో ఏ రకాల పోషకాలు అందుబాటులో ఉన్నాయి ఏ రకాల పోషకాలు అందుబాటులో లేవు భూమిలో ఏమేమి లోపాలు ఉన్నాయో తెలుసుకోవడం ద్వారా దానికి అనుగుణంగా కావలసిన పోషకాలను మనము పంట వేసే సమయంలో అందించవచ్చని అన్నారు, కనుక కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందించే భూసార పరీక్ష సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రఘువీర్ మాట్లాడుతూ తెగుల నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తల గురించి రైతులందరికీ అర్థమయ్యేలా వివరించారు.

వ్యవసాయ చేస్తావేత్తా డాక్టర్ శివ చరణ్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందించే అన్ని రకాల సేవలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకుంటూ మంచి పంటలు మంచి దిగుబడి సాధించగలరని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ గోపాల్ వర్మ , వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రఘువీర్ డాక్టర్ శివ చరణ్ డాక్టర్ సురేష్ డాక్టర్ సునీల్ కుమార్ మహిత ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రావు కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది, మహిత స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదర్శ్, ప్రవీణ్, సుజాత, మరియు వివిధ గ్రామాలకు సంబంధించిన కూరగాయలు సాగు చేసే రైతులు పాల్గొన్నారు.

# రంగంపేట ఆలయ భూములకు హద్దులు ఏర్పాటు




రామారెడ్డి :అమృత్ తెలంగాణ: మండలంలోని రంగంపేట గ్రామంలోని విఠలేశ్వర స్వామి, శివ ఆలయాల భూముల హద్దులను మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఇందిరమ్మైన పరిశీలన కోసం జిల్లా కలెక్టర్ ఆశిష్ సగ్వాన్ వచ్చినప్పుడు, ఆలయ భూముల హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో, రెవిన్యూ అధికారులు ఆర్ఐ రవికాంత్, సర్వేయర్ తో పాటు రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులతో కలిసి హదలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో

కార్యదర్శి ప్రశాంత్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మహేష్, సభ్యులు సురేందర్ సింగ్, పిట్టల అశోక్, సంజయ్ సింగ్, ఎంకంపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# వృద్ధుల సంఘాలను ఏర్పాటు చేయాలి



భిక్కనూర్ : అమృత్ తెలంగాణ: పట్టణ కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిపిఎం రాజయ్య మహిళా సంఘాల సభ్యులతో మండలంలోని గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలకు సోషల్ కార్యక్రమాలు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వృద్ధులు, కిశోర బాలికల సంఘాలను , ఎంటర్ప్రైజెస్ సంబంధించిన కొత్త వాటిని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, అధ్యక్షులు రాజమణి, సీసీలు సంఘం అధ్యక్షులు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సుహానా సో క్యూట్ అనిపిస్తోందిగా!



సుహానా ఖాన్ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు నెట్టింట మహా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లలో కాకలు పుట్టిస్తుంది. ఎలాంటి పోటోలు నెట్టింట వైరల్ అవుతాయో సుహానాకి బాగా తెలుసని ఎన్నోసార్లు రుజువు చేసింది. హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వకముందే అంతకు మించిన ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. కురచ దుస్తులే కాదు..సమయం వస్తే చీర కట్టి మరీ ఆకర్షించుకుంటానని మరోసారి అమ్మడు నిరూపించింది. ఇదిగో ఇక్కడ అందమైన చీరకట్టుకుని క్యామ్ కి ఇచ్చిన ఫోజులిప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఇందులో సుహానా క్రీమ్ కలర్ పలుచని సారీ..మ్యాచింగ్ షోల్డర్ లెస్ బ్లౌజు ధరించింది. చెవులకు గ్రీన్ కలర్ దిద్దులు.. అందమైన హెయిర్ స్టైల్ లో సుహానా మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. సారీ ధరించినా సుహానా ఇంకా 20 ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. పాల నురుగుల సౌందర్యం...సన్నని ఆ శరీర రూపం అన్ని సుహానాని మరింత అందంగా ప్రొజెక్ట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సుహానాని ఇలా చూసి కొన్ని హృదయాలు తట్టుకోలేకపోతున్నాయి. సుహానా సో క్యూట్ అంటూ కామెంట్లు పెట్టిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...బ్యూటీఫుల్..అంటూ అభిమానులు తమ మనసులో భావాల్ని బయటకు తీస్తున్నారు. ఇక బాద్ షా వారసురాలు ది అర్జీస్ తో సుహానా ఖాన్ బాలీవుడ్లో తెరంగేట్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సినిమాతో చాలా మంది వారసులు ఎంట్రీ ఇస్తున్నారు. వాళ్లతో పాటు సుహానాని షారుక్ లాంచ్ చేస్తున్నారు. మరి అమ్మడి స్క్రీన్ ప్రజెన్స్ ఎలా ఉంటుందన్నిది చూడాలి. షారుక్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత కూడా సుహనా ఖాన్ పైనే ఉంది. తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా రాణించాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆరకమైన ప్రయత్నాలు మొదలు పెట్టాడు.

# మరోసారి గొప్ప మనస్సును చాటుకున్న సూపర్ స్టార్..!



టాలీవుడ్ లోని టాప్ స్టార్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. నెంబర్ వన్ రేసులో మహేష్ బాబు ఎప్పుడో చేరిపోయాడు. గత కొన్నేళ్లుగా మహేష్ బాబు వరుస హిట్లతో దూసుకెళుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాడు. 'భరత్ అనే నేను'.. 'మహర్షి'.. 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలతో మహేష్ బాబు హట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది 'సర్కారు వారి పాట'తో మరో సాలీడ్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో మహేష్ బాబును దర్శకుడు పర్శురాం సరికొత్త లుక్కులో చూపించారు. రోజురోజుకీ మహేష్ బాబు అందం పెరగడమే గానీ తగ్గదు అన్నట్లుగా ఈ మూవీలో ఆయన కన్పించారు. మహేష్ కు జోడీగా 'మహానటి' కీర్తి సురేష్ నటించింది. వీరిద్దరి కాంబినేషన్లో తొలిసారి వచ్చిన సినిమానే బాక్సాఫీస్ ను షేక్ చేసింది. దీంతో అటూ కీర్తి ఫ్యాన్స్.. ఇటూ మహేష్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఈ మూవీ తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ తో కలిసి 'ఎస్ఎస్ఎంబీ28' సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాను 2023 ఏప్రిల్ 28న విడుదల చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. ఇకపోతే మహేష్ బాబు తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది చిన్నారులకు మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు చేయించి వారందరికీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీంతోపాటు తాను గతంలో దత్తత తీసుకున్న బుర్రిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించారు. తాజాగా మరోసారి మహేష్ బాబు తన గొప్ప మనస్సును చాటుకున్నారు. బుర్రిపాలెం గ్రామంలోని సర్కారు బడిలో డిజిటల్ లెర్నింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహేష్ బాబు ఫౌండేషన్ సహాయం అందించింది. ఈ విషయాన్ని బుర్రిపాలెం పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సోషల్ మీడియా ద్వారా పంచుకొని మహేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఈ న్యూస్ తెలుసుకున్న అభిమానులు తమ హీరో చేసిన పనికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్లు సైతం మహేష్ బాబు నిజంగా సూపరహే అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో ఈ ట్వీట్ కాస్త నెట్టింట్లో వైరల్ గా మారింది.

# బేబీ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?



షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించిన వైష్ణవి చైతన్య ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చింది. బేబీ సినిమాతో అమ్మడు లీడ్ రోల్ ఛాన్స్ అందుకోగా అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. బేబీ హిట్ పడటంతో వైష్ణవికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. ఆశీష్ తో లవ్ మీ సినిమా చేసిన అమ్మడు ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో కాస్త కంగారు పడింది. ఐతే సిద్ధుతో జాక్ సినిమా ఒడ్డున పడేస్తుందని భావించగా అది కూడా తుస్సుమన్నది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేసిన వైష్ణవి చైతన్య మరో ఫెయిల్యూర్ సినిమా తన ఖాతాలో వేసుకుంది. లవ్ మీ సినిమా పోయినా జాక్ తనను కాపాడుతుందని భావించిన వైష్ణవి చైతన్యకు పెద్ద షాక్ తగిలినట్టు అయ్యింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పరిస్తే ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ కైనా ఛాన్స్ లు రావడం కష్టం అలాంటిది వైష్ణవి చైతన్యకు ఇక మీదట అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ముఖ్యంగా అమ్మడు ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా అన్నట్టు కాకుండా పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేస్తే బెటర్ అని ఆడియన్స్ భావిస్తున్నారు.



యషికా ఆనంద్ హాట్ ఇన్ ఎల్లో

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com